
పెళ్ళికిముందే
ప్రేమించిన వాడికి
లొంగిపోయిందంటే
ఆమె
అపవిత్రురాలా?



# మృగ తృష్ణ

ఇప్పుడే కాలేజి నుంచి వచ్చిన వసంతకి చాలా నీరసంగా అలసటగా వుంది.

దానికి తోడు తల్లి చెప్పుతున్న మాటలు వినేసరికి ఆ నీరసం రెట్టింపు అయ్యింది.

కోపాన్నంతా చేతిలోని కాఫీ కప్పు మీద చూపిస్తూ 'ధనేల్'మని శబ్దం అయ్యేలా డైనింగ్ టేబిల్‌మీద పెట్టి విసురుగా కుర్చీలోంచి లేచింది.

"అలా కప్పు పగలకొడితే ఏమొస్తుందే? నా మాటమీద నమ్మకం లేకపోతే డ్రాయింగ్ రూమ్‌లో ఉత్తరం వుంది చదువుకో" అంది సీతమ్మ కూతురివేపు నిరసనగా చూస్తూ.

వసంత విసురుగానే డ్రాయింగ్ రూమ్‌లోకి వచ్చి నరసు టేబిల్ సొరుగు లాగింది.

మడత పెట్టివున్న ఇన్‌లాండ్ కవరుని ఆత్రంగా చేతుల్లోకి తీసుకుంది.

ఆమె కళ్ళు చురుగ్గా అక్షరాల వెంట కదిలాయి.

చదువుతున్న కొలది వసంతకి మతి పోయినంత పని అయ్యింది.

* * *

"........."

సీత వదినా! నాకు ఇలా వ్రాయటానికి మనసు ఒప్పటం లేదు. కానీ నాకు నువ్వు ప్రాణమిత్రురాలివి. నా పరిస్థితిని సహృదయంతో అర్థం చేసుకుంటావన్న ఆశతో, ధైర్యం చేస్తున్నాను...

...ఈ పదిరోజుల్లో శ్రీకాంత్ ఎందుకో చాలా మారిపోయాడు. ఎంత చెప్పినా వసంతని చేసుకొందుకు ఒప్పుకోవటము


SANJAY '83

లేదు. కారణం తెలీగదు వాడు తనకిగా తను వసంతని పెళ్ళి చేసుకుంటానని చెప్పినేకదా.... మనము మాట్లాడుతున్నాము. కాని తీరా తాంబూలాలు పుచ్చుకునే సమయానికి "నాకీ పెళ్ళి ఇష్టంలేదు" అంటు న్నాడు

కారణం ఏమిటో ఎంత అడిగినా చెప్పటం లేదు

సీత! నువ్వు నన్ను దయచేసి అపార్థం చేసుకోవద్దు శ్రీకాంత్ నాకు కొడుకే కావచ్చు తల్లిగా నాకు వాని మీద సర్వాధికారాలు వున్నాయి. కాని వాడి మనసుకి నచ్చని పెళ్ళి చేసేశక్తి మాత్రం నాకు లేదు

ఎదుకంటావా?

ఆడ్డాలనాడే బిడ్డలు. పాతికేళ్ళు వచ్చి, స్వాతంత్ర్యుడైన కొడుకుని పెళ్ళి విషయంలో నిర్బంధించే హక్కు ఎవరికి లేదు.

వసంతమీద నీకు ఎంత ప్రేమ వుందో నాకూ అంతే మమకారం వుంది. ఆ సంగతి నీకూ తెల్సు దాని చిన్నప్పుడు నీకు ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటే కొన్ని నెలల పాటు దాని నేను పెంచాను

శ్రీకాంత్ చాలా పొరపాటు చేస్తున్నాడు వసంత విషయంలో తనకిగా తను ఆశలు కల్పించి ఇప్పుడు కాదంటున్నాడు. వాడి తరఫున నేను క్షమాపణలు చెప్పుకుంటున్నాను.

ఏ బావిలోనో దూకుతానని వాడ్ని బెదిరించి వసంత మెళ్లో తాళి కట్టించినా దాన్ని ప్రేమించేలా చెయ్యలేను కదా? వాళ్ళిద్దరూ బ్రతుకంతా ఎడమొగం పెడ మొగంగా వుంటే ఆ పెళ్ళి అన్న మాటకి అసలు అర్థం వుండదుకదా?

శ్రీకాంత్ కాకుంటే లోకం గొడ్డుపోదు. వేరే మంచి వరుడ్ని చూసి దానికి పెళ్ళి చేద్దాము ఈ క్షణం నుంచి దాని వివాహ బాధ్యత నీకెంత వుందో నాకూ అంతే వుంది.

మనము ఎన్నో సంబంధాలు చూస్తాము అన్నీ కుదురుతాయా? పీటలవరకూ వచ్చిన పెళ్ళిళ్ళు ఆగిపోతున్న రోజులు అందుకని......"

* * *

అంతే!

వసంతకళ్ళు క్రోధంతో పదునెక్కాయి.

ఇంక ఆ పైన ఆ లేఖని చదవలేక పోయింది!

తామసంగా వుత్తరాన్ని డ్రాయర్ సొరుగులోకి విసిరి బలంగా సొరుగు మూసింది

ఆ ధాటికి టేబిల్ మీద వస్తువులు స్వల్పంగా స్థానభ్రంశం చెందాయి.

అసహనంగా మంచంలో వాలి కళ్ళు మూసుకుంది.

మనసంతా అనిర్వచనీయమైన సన్నని వేదన హృదయంలో ఒక భాగం కాలుతున్నట్లు అంతు తెలియని బాధ...

ఆలోచిస్తున్న కొద్దీ మనసు అలిసి పోతోంది వుత్తరం లోని వాక్యాలే పదే పదే మనసులోకి వస్తున్నాయి.

"శ్రీకాంత్ ఎందుకో వసంతని చేసుకుందుకు ఒప్పుకోవటము లేదు.

అసహనంగా తల విదుల్చుకుంది.

"ఊహు... కాదు శ్రీకాంత్ ఒక్క

ఒప్పుకోక పోవడం ఏమిటి! తనంతగా నను కోరుకున్న మనిషి వద్దంటున్నాడంటే ఎలా నమ్మటం? కాదు. వాళ్ళంతే ఏదో కుట్ర పన్నుతున్నారు. అతని చుట్టూ ఉచ్చులు బిగిస్తున్నారు.

అవతల వేరే ఎవరయినా ఇంకా ఎక్కువ ఆస్తి ఎరచూపి ఉండవచ్చు

బాంధవ్యం స్నేహం కంటే డబ్బు విలువ కదా? అందుకే నెమ్మదిగా వాడుకు మత్తు పెడుతున్నారు. కాని నన్ను మాత్రం మధ్య పెట్టలేరు!

"ఊహూ... శ్రీకాంత్ వసంతని చేసుకుందుకు ఒప్పుకోవటము లేదా!"

ఆహా... ఎంత అందమైన అబద్ధం? ఎంత అనుకని వాక్యం?

వస్తువు కాదు వసంత.


"శ్రీకాంత్ అనే యువకుని ప్రీతి పాత్రమైన అమ్మాయి! "వసంత" అంటే కాలేజి బ్యూటీ! అలాంటి బ్యూటీని మగవాడు వద్దంటాడా?" అనుకుంది గర్వంగా.

అలా అనుకోగానే అశాంతి దూరం అయ్యింది. మనసు పూలకొమ్మలా పులకించింది. అతని తియ్యని తలపులతో కళ్ళు అరమూసింది. ఆమె మనో నేత్రం ముందు శ్రీకాంత్ అందమైనరూపం చిరునవ్వుతో నిలిచింది.

* * *

శ్రీకాంత్‌తో వసంతకి పరిచయం ఏడు ఎనిమిది నెల్ల క్రితం జరిగింది.

అతను ఉద్యోగ ప్రయత్నంలో తిరి



విజయవాడనుంచి హైదరాబాద్‌కి వచ్చినప్పు డల్లా తమ ఇంట్లోనే దిగేవాడు

కారణం అతని తల్లి వసుంధర, వసంత తల్లి సీతమ్మ ప్రియమిత్రురాండ్రు. ఎక్కడో తీగ కాయ పీసు బంధుత్వం కంటె చిన్ననాటి స్నేహమే వాళ్ళిద్దరి మధ్యన ఎక్కువ.

శ్రీకాంత్, వసంత చిన్నపిల్లలుగా వున్నప్పుడు స్నేహితురాళ్ళిద్దరూ ప్రక్క ప్రక్క ఇళ్ళల్లోనే వుండేవారు

శ్రీకాంత్ వసంత కంటె ఐదు సంవత్సరాలు పెద్దవాడు. చిన్నప్పుడు "అత్త! అత్త!" అంటూ సీతమ్మ వెంట వుండే వాడు.

సీతమ్మకి వసంత ఒక్కత్తే కూతురు. శ్రీకాంత్ వసుంధరకి ఒక్కడే కొడుకు.

అయితే మధ్యలో దాదాపు పది సంవత్సరాలు భర్తల ఉద్యోగరీత్యా స్నేహితురాళ్ళిద్దరూ విడిపోయినా తిరిగి ఒక పెళ్ళిలో కల్సుకోవటంతో మరుగున పడ్డ స్నేహం తిరిగి మారాకు వేసింది రాకపోకలు మొదలయ్యాయి

అదిగో... ఆ పరిచయంతోనే శ్రీకాంత్ ఉద్యోగ ప్రయత్నాల్లో హైదరాబాద్‌కి వచ్చినప్పుడల్లా సీతమ్మ ఇంట్లోనే దిగే వాడు

దాదాపు పది సంవత్సరాల ప్రౌఢ యవ్వనంతో అందంగా హుషారుగా వున్న శ్రీకాంత్‌ని చూసిన సీతమ్మ హృదయం వాత్సల్యంతో పొంగింది. ఒక్క చక్కటి ఆలోచన కూడా ఆవిడ మనస్సులో మెదిలింది

"వసంతకి శ్రీకాంత్‌కి మంచి జోడి. నిజమే. చిన్నప్పుడు వసుంధరా తనూ ఎంతో సన్నిహితంగా వుండేవారు ఒక్క తల్లి పిల్లల్లాగ పెరిగారు. పెద్దయ్యాక పెళ్ళిళ్ళయి బాధ్యతలవల్ల తాత్కాలికంగా దూరం అయ్యారు కాని ఇప్పుడు తిరిగి ఆ స్నేహాన్ని బాంధవ్యంగా మార్చుకో వచ్చు కదా! తమ స్నేహాన్ని శాశ్వతం చేసుకోవచ్చు కదా!" అనుకుంది.

ఆ ఆలోచన వచ్చాక శ్రీకాంత్‌పట్ల శ్రద్ధ ప్రేమ మరింత పెరిగాయి.

శ్రీకాంత్ ఉద్యోగరీత్యా తరచూ అంటే ఈ ఏడు ఎనిమిది నెలల కాలంలోనూ నాలుగుసార్లు హైదరాబాద్‌కి రావటం జరిగింది.

సీతమ్మతో పాటు నారాయణరావ్ కూడా శ్రీకాంత్‌ని ఎంతో ఆదరించి ఆతిథ్యం ఇచ్చాడు.

కొత్తలో వసంత అతనితో ఎక్కువగా మాట్లాడేది కాదు

అతను అందమైన విగ్రహం పట్ల ఆకర్షణ కలిగినా బిడియంగా వుండి పోయేది

కాని శ్రీకాంత్ చాలా చొరవగల మనిషి. తనుగా తను మాటలు కలిపి ఆమెతో స్నేహం చేసుకున్నాడు.

పనికట్టుకుని ఆమె గదిలోకి వచ్చేవాడు. దీక్షగా చదువుకు౦టున్న వసంత ఇంగారు పడేది

శ్రీకాంత్ చిత్రంగా కనుబొమలు ముడిచి-

"ఏమిటి? నన్ను చూసి అలా బెదిరి పోతున్నారు? మీ కంటికి నేనో రాక్షసుడిలా కనిపిస్తున్నానా?" అనేవాడు తమాషాగా నవ్వుతూ

"రాక్షసుడు" అన్న చోట రాను

మామూలుగా" మార్పు చేసుకునేది వసంత!

* * *

ఒకరోజు వసంత కాలేజి నుంచి వస్తూంటే దార్లోనే కాపేశాడు బలవంతంగా ఆమెని దగ్గర్లోనే వున్న పార్కుకి తీసుకెళ్ళాడు

"మీతో కొద్దిగా మాట్లాడాలి. దయచేసి కూర్చోండి" అన్నాడు అభ్యర్థనగా.

ఎరటి జరీ బార్డర్‌తో చిలకాకు పచ్చ రంగు పట్టు పరికిణీ, లేత గులాబి రంగు జార్జెట్ ఓణి, నల్లటి జాకట్టు సన్నగా పొడవుగా వున్న రెండు జడల్లో ఒకటి భుజం మీదుగా ముందుకి వాలి ఒళ్ళో మెలికలు తిరిగింది. భయంతో పల్చగా అదిరే ఎర్రని లేత పెదాలు. ముక్కు కొసన సంధ్య వెలుగుపడి మెరుస్తున్న బంగారు స్టడ్. సిగ్గుల దొంతరలతో బరువెక్కిన కనురెప్పలు...

పదునెనిమిదేళ్ళ ఆ అమ్మాయి అందాన్ని కళ్ళతోనే గ్రోలుతూ... ఆరాధనగా అన్నాడు.

"చూడండి! నా గురించి మీ అభిప్రాయం ఏమిటి?"

"..............."

"ప్లీజ్! చెప్పండి నేనంటే మీకు ఇష్టమేనా?" అతని కంఠంలో ఆత్రత స్పష్టంగా వ్యక్తం అవుతోంది

వసంత మరింతగా తలదించుకుంది

"చాలా ఇష్టం" అని చెప్పాలి అనుకుంది.

కానీ కంఠం పెగలటం లేదు.

"దయచేసి చెప్పండి నాకు చాలా ఫ్రాంక్‌గా మాట్లాడటం అలవాటు. నేనంటే మీకిష్టమేనా?"


వసంత కొంచం తల ఎత్తి మళ్ళీ దించుకుంది.

"ఎ... ఎందుకు?" ఎలాగో ప్రయత్నం మీద పెదవి కదిపింది

"ఎందుకా? అది తరవాత చెప్తాను ముందు నేనంటే ఇష్టమో కాదో చెప్పండి"

---

## మగవంటి మనిషి



"కనీసం నాలుగు సంవత్సరాల క్రితం పెళ్ళి చేసుకొన్న మగ వంటమనిషి కావాలని" పేపర్లో ప్రకటించాడు కుటుంబరావు

"పెళ్ళయిన వాడే ఎందుకు కావాలంటున్నారు?" అతడి భార్య తాయారు అడిగింది.

"నీ సణుగుడ్ని భరించాలంటే... అతడికి పెళ్ళాంతో... కనీసం నాలుగేళ్ళ అనుభవమైనా ఉండొద్దా?" జవాబిచ్చాడు కుటుంబరావు.

— జూపిటర్

అన్నాడు నిర్బంధంగా

వాలుగా కళ్ళెత్తి అతనికేసి చూసి "ఇష్టమే" అన్నట్లు తల కదిలించింది

చందమామలోని వెన్నెలంత అతని మొఖంలోకి వచ్చినట్టు ప్రఫుల్లం అయ్యింది అతని వదనం.

చిప్పున ఆమె చేతిని అందుకుని మెత్తగా స్పృశించి వదిలేశాడు.

"వసంత్! థాంక్స్! నిన్ను చూసిన క్షణం నుంచి నా మనసు నాది కాకుండా పోయింది. అందమైన నీ రూపం నా గుండెలో ముద్ర పడిపోయింది. తొందర్లోనే మంచి ఉద్యోగం ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాను. మా అమ్మ కోడలికోసం కలవరిస్తూంది. ఆవిడకి నీ పేరు చెప్పాను. కాని ముందు నాకు నీ మనసేమిటో తెలియాలి కదా? అందుకే ఇంతగా ప్రెస్ చేశాను సారీ... బట్ ఐ లవ్ యూ... ఐ యామ్ మాడ్ ఆఫ్టర్ యూ..."

వసంత నిరుత్తరురాలు అయ్యింది.

నిశ్శబ్దంగా తలెత్తింది.

ఆమె కళ్ళల్లో కోటి చందమామ వెలుగులు! మనసునిండా మల్లెల గుభాళింపులు...

వరమిచ్చిన వేల్పుని చూసినట్టు కృతజ్ఞత వర్షించే కళ్ళతో అలాగే చూస్తూ వుండిపోయింది.

"ఇదిగో... నాకు కళ్ళ భాషలు తెలియవమ్మాయి నోటితో చెప్పాలి" అన్నాడు కొంటెగా నవ్వుతూ.

చటుక్కున తల దించుకుంది వసంత. చల్లని గాలి వీచింది. మల్లెలు అరవిరిశాయి నీలి ఆకాశంలో చుక్కలు మొలిచాయి మబ్బు మాటున చందమామ తొంగి చూస్తూంటే ఇంటికి వచ్చింది వసంత. ఆమె మనసునిండా మధురోహలు...

"ఇవ్వాళ్ళ ఇంత ఆలస్యం అయ్యిందేమే వసూ" అడిగింది సీతమ్మ.

"ప్రైవేట్ క్లాస్" గొణిగింది వసంత!

* * *

ఆ రోజు తెల్లవారు ఝామునే మూడు గంటలకి లేచి శ్రీకాంత్ విజయవాడకి వెళ్ళిపోయాడు

గాఢనిద్రలో వున్న వసంతని ఎవ్వరూ లేపలేదు.

కాని నిద్ర లేవగానే ఎదురుగా టేబిల్ మధ్య ఓ చిన్న కాగితం మడత కనిపించింది

"-సౌరభము లేల చిమ్ము  
పుష్ప వ్రజము?  
చంద్రికల నేల వెదజల్లు  
చందమామ!  
ఏల సలిలమ్ము పారు  
గాడ్పేల విసరు?  
ఏల నా హృదయమ్ము  
ప్రేమించు నిన్ను?-"  
యువర్ బిలవ్వుడు-శ్రీకాంత్.  
—..." అని!

వసంత గుండె ఝల్లుమంది....

ఆ చిన్ని ప్రాణం లేని కాగితాన్ని ముందు పెదాలకి ఆ తరువాత హృదయానికి హత్తుకుంది వసంత!

* * *

శ్రీకాంత్ ఆఖరి విజిట్‌గా హైదరాబాద్‌కి వచ్చాడు.

అతను బ్యాంకు టెస్టు పాసయ్యాడు.

ఇంటర్వ్యూ చక్కగా చేసి ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యాడు దగ్గరుండి అపాయింట్ మెంటు ఆర్డర్సు వేయించుకునే ప్రయత్నంలో సఫలీకృతుడయ్యాడు. విజయ గర్వంతో అతని కళ్ళు మెరుస్తున్నాయ్.

అప్పటికే పెద్దల మధ్య శ్రీకాంత్ వసంతల వివాహానికి మాటలు జరుగుతున్నాయి ఇరుపక్షాలవారు సుముఖంగానే వున్నారు

తమ చిన్ననాటి చెలిమి వియ్యంగా మారబోతున్నందుకు సీతమ్మ ఆనందానికి హద్దే లేదు

శ్రీకాంత్‌కి అల్లుని మర్యాదలు జరుగుతున్నాయి

ఆర్డర్సు అందుకున్న శ్రీకాంత్ సరాసరి ఇంటికి వచ్చి నారాయణరావు దంపతులకి పాదాభివందనం చేశాడు ఆ రాత్రికే అతని ప్రయాణం

అయితే వసుంధర హైదరాబాద్ నుంచి మంచి జరీ పనితనం చేసిన నాల్గు చీరలు చక్కటి రాళ్ళ గాజులు కొని పంపించమని చిన్న ఉత్తరంతో పాటు కొంత డబ్బు కూడా సీతమ్మకి కొడుకుచేత పంపించింది.

ఆ రోజు శనివారం కావటంతో రెండు గంటలకల్లా కాలేజి నుంచి ఇంటికి వచ్చేసింది వసంత

అప్పటికే భోజనాల కార్యక్రమం ముగించి ముస్తాబయి వున్న సీతమ్మ వసంతకి ఇంటిపని అప్పగించి ప్రక్కింటి ఇల్లాలితో బజారుకి వెళ్ళింది.

అప్పటికే శ్రీకాంత్ భోజనం చేసి గదిలో ఫాను కింద గాఢ నిద్ర పోతున్నాడు.

* * *

తల్లి చెప్పిన ప్రకారం మధ్యాహ్నం మూడు గంటలకి "ఉప్మా" చేసి 'టీ' పెట్టింది వసంత.

శ్రీకాంత్ గదిలోకి తీసుకెళ్ళి టిఫిన్ ఇచ్చింది కాని ప్లేటుకి బదులుగ ఆమె చేతిని చొరవగా అందుకున్నాడు శ్రీకాంత్

ఆ చేతిని బిడియంగా విదిల్చుకుని గదిలోంచి పోబోయింది వసంత



## గర్భిణీ స్త్రీలు సిగరెట్లు కాలిస్తే....

మనదేశంలో తక్కువగాని... విదేశాలలో స్త్రీలు సిగరెట్లు విపరీతంగా కాల్చేస్తారు! అటువంటివారికి ఈ మధ్య అమెరికాకు చెందిన శాస్త్రవేత్తలు ఓ హెచ్చరిక చేశారు గర్భిణీ స్త్రీలు సిగిరెట్ కాలిస్తే...గర్భస్రావం అవడానికి అవకాశాలు చాలా ఉన్నాయి అంతేకాక... ఇంకా ఎన్నో అనారోగ్య లక్షణాలు ప్రబలుతాయట! మరి అటువంటి స్త్రీలంతా... మంచి పిల్లలు ముఖ్యమో...లేక తమ తాత్కాలిక సుఖం ముఖ్యమో...తేల్చుకోవాలి!

— గురు

కాని శ్రీకాంత్ ఆమెని అంత తేలిగ్గా వదల్లేదు.

మెరుపులాంటి మోహావేశంతో ఆమెని గాఢంగా చేతుల్లోకి తీసుకుని చెక్కిళ్ళమీద చుంబించాడు.

ఈసారి ఇంకా తీవ్రంగా ప్రతిఘటించింది వసంత.

కాని డేగని కోడిపిల్ల గెలవలేదుకదా? శ్రీకాంత్ ముందు ఆమె ఓడిపోయింది.

"ఏయ్ వసూ! ఎందుకు పిరికిదాన్లా అలా పారిపోతావ్? అయినా ఇంకా ఏమిటి నీకు భయం. నువ్వు నా కాబోయే భార్యవి తెలుసా? అయినా ఇప్పుడేం కొంప మునిగిపోయిందని?" అన్నాడు ఆమె కొంగు చేతికి చుట్టుకుంటూ.

"......" అయినా వసంత తన పెనుగులాట మానలేదు అతన్నుంచి విడివడటానికి శతవిధాల ప్రయత్నించింది.

ఆమె తిరస్కరించిన కొద్దీ అతనిలో పట్టుదల పెరిగింది.

"వసూ! మొండితనం చెయ్యకు అయినా మనమేమన్నా పరాయివాళ్ళమా? పొద్దుట్నుంచి చూస్తున్నాను... తలంటుకున్న జుత్తు... తెల్లటి ప్రింటెడ్ చీరలో నన్ను మరీ... మరీ కవ్విస్తున్నావ్ అయినా... ఈ రోజు నా మనసు ఎందుకో ...చాలా... సంతోషంగా వుంది వసూ! నువ్వు నా దానివి కాబోతున్నావ్ ఆ అదృష్టమే నాకు ఇంత మంచి ఉద్యోగాన్ని ఇచ్చింది. వసూ... ప్లీజ్... నన్ను నిరుత్సాహపర్చకు..." అంటూ ఆవేశంతో ఆమెని గట్టిగా బంధించి పూర్తిగా లోబరుచుకున్నాడు.

దాంతో అతన్ని ఎదిరించే శక్తిని పూర్తిగా కోల్పోయింది వసంత.

అతని వెచ్చని మాటలు... విద్యుత్ ఘాతం లాంటి స్పర్శ... వసంతని మైమరపించి లోబరుచుకున్నాయి. వెన్నలా అతని స్పర్శలో కరిగిపోయింది. ఇంకా మొండితనం చేస్తే అతనికి ఎక్కడ కోపం వస్తుందో. తమ వివాహం రద్దు అవుతుందేమో అని కూడా కించిత్ భయపడింది.

అతను కోప్పడి తోసేస్తే ఏమౌతుందో ఎక్కడ కించపడతానోనని శంకించింది.

"నిజమే! అతనెవరు? తనకి కాబోయే భర్త. తన్ని ద్వేషంతో లోబరుచుకోడు ప్రేమతోనే కదా పిలుస్తున్నాడు" అని సమర్థించుకుంది. నిజానికి- అసలు ఆమె అంతగా ఆలోచించుకునే అవకాశం, తర్కించుకునే వ్యవధి లేనంత స్వల్పకాలంలో మెరుపు మెరిసినట్లు ఆ సంఘటన యాదృచ్ఛికంగా జరిగిపోయింది.

వసంత ప్రమేయం, అంగీకారం ఏమీ లేకుండానే అతను ఆమెని బంధించివేశాడు. బలిష్ఠమైన శ్రీకాంత్ చేతుల్లో లేత కొమ్మలాంటి వసంత ఎదుర్కోలేకపోవటంకూడా కొంతవరకూ దోహదంచేసింది.

ఆ తరువాత చప్పగా చల్లారిపోయిన "ఉష్మ"ని చాలా ఆప్యాయంగా తీర్చాడు శ్రీకాంత్. సరసరే వసంతని కూర్చోపెట్టుకున్నాడు. చెదిరిన ఆమె జుత్తుని సరిచేశాడు.

"ఛ... ఎందుకు కన్నీళ్ళు. మరో రెండు నెలల నాటికి నీ మెళ్ళో ఆ మూడుముళ్ళు వేసెయ్యనూ..." అని లాలించాడు.

"ఏమో! నేను నిమ్మళ్ళే నమ్మ

కున్నారు - అయినా మీరు తొందరపడ్డారు ...'' అంది వేగంగా కన్నీళ్ళ మధ్య.

నవ్వుతూ చూశాడు శ్రీకాంత్.

"తొందరా? నువ్వు మరీ నన్ను క్షంతిగా కనిపిస్తుందేమో తొందరకాక." అంటూ ఆమె నొసటిని వొంగి ముద్దాడాడు

ఆ తరువాత అతనిలో కనపించిన ఉత్సాహం, టిఫిన్ తిన్నంతసేపూ అతడు తనపట్ల అనురాగంతో ప్రవర్తించిన తీరూ చూశాక వసంత హృదయం స్థిమితపడింది

"పరవాలేదు శ్రీకాంత్ కాస్త అర్థం చేసుడు" అనుకుని తృప్తిపడింది

వలు అంత ప్రేమని వ్యక్తంచేసిన వ్యక్తిని నమ్ముకున్నా ఎలా ప్రవర్తించాలో ఆ సమయాన గొప్ప ఎవరికీ ఆఖరికి తల్లికి కూడా ఈనాటిదాకా - చెప్పలేదు మధుర స్మృతిగా తనలోనే దాచుకుంది.

ఆ మర్నాడు అతడు ఊరికి వెళ్ళిపోయాడు.


* * *

శ్రీకాంత్ అలా వెళ్ళి, ఉద్యోగంలో చేరి సరిగ్గా మూడు నెలలు అయ్యింది.

అప్పట్నుంచి అతని దగ్గర్నుంచి గాని అతని తల్లిదండ్రుల దగ్గర్నుంచిగాని ఏసమాచారం లేదు

"వైశాఖమాసం దగ్గరికి వస్తుంది" అని తొందరపడుతున్నారు వసంత తల్లిదండ్రులు

తాంబూలాలు పుచ్చుకుని లగ్నం పెట్టుకుందాం రావాలనుకుంటున్నాము మీకు ఎప్పుడు వీలవుతుందో వ్రాయమని నారాయణరావ్‌గారు వ్రాసిన లేఖకి బదులుగా శ్రీకాంత్ తల్లి సుందరి సీతమ్మ జవాబు వ్రాసింది.



ఆ ఉత్తరాన్ని గూర్చి ఇందాక సీతమ్మ కూతురికి చెప్పింది

ఆ ఉత్తరాన్ని తండ్రి టేబిల్ సొరుగులోంచి తీసి చదివింది వసంత

అంతే ఆమె మనసంతా అల్లకల్లోలం అయ్యింది నిడుపంతా మండుతున్నటు సన్నని ఆవేదన...

శ్రీకాంత్ ఈ పెళ్ళికి ఒప్పుకోవటం లేదంటే వసంత హృదయం అంగీకరించడం లేదు ఏ కట్న కానుకలు చాలక పెద్దలే మాయోపాయం చేస్తున్నారని ఆవేశపడింది.

"హుం...మా ఇద్దర్ని ఎవరూ విడదియ్యలేరు శ్రీకాంత్ నా వాడు అదేదో నేను సూటిగా తేల్చుకుంటాను" అనుకుంటూ ఆవేశంగా తన గదిలోకివెళ్ళి తలుపులు మూసుకుంది వసంత.

అతని పేర్న పర్సనల్ గా ఒక ఉత్తరం వ్రాసి ఆ మర్నాడే పోస్టులో వేసింది.

* * *

వసంత ఎదురు చూసినట్లే శ్రీకాంత్ నుంచి వెంటనే జవాబు వచ్చింది. అయితే అతని ఆ ఉత్తరం ఆమెని ఎంతో ఆశాభంగాన్ని కలిగజేసింది.

"—ఈ పెళ్ళి ఇష్టంలేదని చెప్పిన మాట నిజమేనని ఇందులో ఎవరి ప్రమేయమూ ఒత్తిడి ఎంతమాత్రం లేదని కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల తనే ఆ పెళ్ళి విరమించుకున్నానని శ్రీకాంత్ వ్రాస్తూ, ఆనాటి యాధృచ్ఛిక సంఘటన ఇద్దరి మధ్య జరిగిన శారీరక సంబంధాన్ని గూర్చి కూడా శ్రీకాంత్ ఇలా వ్రాశాడు.—

"........."

వసూ!

ఆ రోజు-నేను మర్చిపోలేదు. నాకు ఇప్పటికీ బాగా జ్ఞాపకం వుంది ... ఆవేశమో, నీ మృదుత్వమో...కారణం ఏదైనాగాని...ఒక చిన్న "తప్పు" మన మధ్య జరిగిపోయింది.

అయితే ఆ తరువాత ఆ విషయం గురించి నేను చాలా తీవ్రంగా ఆలోచించిన మీదటే మన వివాహం రద్దు చేసుకునే నిర్ణయానికి వచ్చాను

ఆ రోజు నువ్వు నాకు టిఫిన్ పెట్టటానికి వచ్చావు నేను "ఉమెన్ సైకాలజీ" గురించి ఎన్నో పుస్తకాలు చదివాను అదే ఆ రోజు నీపై ప్రయోగించాను నాకాబోయే భార్య యొక్క 'వ్యక్తిత్వాన్ని' తెల్సుకోవాలి అనుకున్నాను.

కోర్కెతో నేను నీ చెయ్యి అందుకున్నాను.

నేవు నాకు చాలా సులభంగా లొంగిపోయ్యావు. హైదరాబాద్ లో వుండి కో-ఎడ్యుకేషన్ కాలేజీలో చదువుకొంటున్నావు ఫ్రెండ్స్ తో సినిమాలకి షికార్లకి వెళతావు ఏ చిన్న అవుసరం వచ్చినా సిటీకివెళ్ళి నీ పని నవ్వే స్వయంగా చేసుకొంటున్నావు- "మోపెడ్" నడుపుతావు.

వసూ నాకు ఒక్కర్తే ఆడపిల్ల మొగపిల్లలులేరు అయితే ఆలోటు నాకువెప్పుడూ కనిపించకూడదనీ దానికి అన్నీ నేర్పించాను. "మోపెడ్" కొనిచ్చాను. ఈరోజుల్లో కూడా ఆడపిల్లలు అబలలేంటి? వాళ్ళు సబలలు అసలు మగవాళ్ళకి వాళ్ళు దేనిలో తక్కువని? అందుకే మా వసూకి నేను స్వేచ్ఛనిచ్చాను కొడుకయినాకూతురయినా నా కదే!

మీ నాన్నగారు నాతో ఆ మాటలు అంటున్నప్పుడు నువ్వు అక్కడే వున్నావు కదా?

అంత చక్కగా పెరిగి సిటీలో చదువుకొంటున్న అమ్మాయివి నువ్వు ఎన్నో జాగ్రత్తలు మెళకువలు నీకే తెల్సి వుండాలి కదా?

అలాంటి నువ్వు నన్ను ఎదిరించలేక పోవటం కేవలం ఒక చిన్న 'సాకు' మాత్రమేనని నా అభిప్రాయం.

అయితే ఆ రోజు—పెళ్ళి అయ్యాకనే అలాంటి అనుభవం పొందటంలో ఆనందం వుందని నువ్వు అన్నావు నన్ను పదేపదే బతిమాలావు ఆ విషయాలు... అప్పటి నీ కళ్ళల్లోని భయాలు... అన్నీ నాకు జ్ఞాపకం వున్నాయి. కాని అది ఒక సమర్థింపుగా నీవు చెప్తే మాత్రం నేను ఒప్పుకోను

తన అభిరుచికి అభిప్రాయానికి వ్యతిరేకంగా ఒక చిన్న చర్య జరుగుతున్నప్పుడు, ఒక స్త్రీ...అదీ "నీలాంటి" అమ్మాయి ఎదిరించలేదు అంటే... కో... ఐ కాంట్ ఎగ్రీ స్త్రీ తనలోని బలహీనతల్ని కప్పి పుచ్చుకుందుకు చెప్పే మాయమాటలవి" అని నా అభిప్రాయం

సిటీలో "మోపెడ్" నడుపుతూ యూనివర్సిటీలో అల్లరి అబ్బాయిల మధ్య చదువుకునే అమ్మాయివి, ఒక మగవాడ్ని దూరంగా ఎలా వుంచాలో తెలియదు అంటే ఎవరన్నా నేను మాత్రం ఒప్పుకోను నువ్వు అంటే అసలే ఒప్పుకోను

అది తరతరాలుగా స్త్రీకి మనస్తత్వం. అంతేగాని చేతకానితనం మాత్రం కాదు

నేను స్త్రీకి సంబంధించిన ఒక ధర్మశాస్త్రంలో ఒక శ్లోకం చదివాను—

శ్లో॥ "న లజ్జా న వినీతత్వం
న దాక్షిణ్యం న భీరుతా
ప్రార్థనా భావ ఏవేతి సతిత్వే
కారణం స్త్రియాః" అని

అంటే అర్థం అయిందనుకుంటాను.

కాబట్టి ఆనాటి మన కలయిక కూడా కారణం కేవలం నీ స్త్రీత్వం ఒక్కటే

---

## ముద్దు



రెండో క్లాసు చదువుతున్న రామూ...వాళ్ళ అమ్మని అదేపనిగా ముద్దు పెట్టుకుంటున్నాడు

"ఇవాళ నీకేమయిందిరా?" ఆశ్చర్యంగా అంది రామూ తల్లి.

"నీ జలుబు నాకు అంటితే ... నేను కనీసం నాలుగయిదు రోజులు స్కూలుకు వెళ్ళనవసరం లేదు కదా!" అమాయకంగా అన్నాడు రామూ.

—జూపిటర్

కాదు నీ అంతర్గత కోరిక కూడా అని నా అభిప్రాయం

కాదనగలవా?

వసూ! ముందు నువ్వు నన్ను ఎదిరించినా క్రమంగా నువ్వు మొగ్గు చూపబట్టే కదా నేను నిన్ను వశపరుచుకోవటం జరిగింది

కానీ వసూ! నువ్వు చివరిదాకా అలాగే ప్రతిఘటిస్తే నేను నిన్ను తప్పకుండా విడిచి పెట్టేవాడినికానా? మగవాడి పశుబలం ముందు స్త్రీ నెగ్గ లేదంటే నేను ఒప్పుకోను "అపరకాళి" "పరాశక్తి" అని ఎవర్ని అన్నారటా? ఝాన్సీ, వీర రుద్రమ్మ చండీరాణి స్త్రీలు కారా?

కాబట్టి ఆనాటి తప్పుకి నువ్వు సగం ఊహూ...కాదు...పూర్తిగా బాధ్యురాలివి

నాకాబోయే భార్య బలహీనతల్ని నేను పరీక్షించదల్చుకున్నాను నువ్వు ఓడిపోయావు

ఆ తరువాత ఆ విషయం గురించి చాలా ఆలోచించాను ఒక విధంగా నీకు అన్యాయం చెయ్యటం మంచిదికాదేమో! కాని అలా అని నాకు నేను అన్యాయం చేసుకోలేనుకదా? నీవు నాకు లొంగిన బలహీనత... అశక్తత తోటే.......... వేరే.......... వారెవరికయినా ...... ..............."—

అంతే! వసంత పళ్ళు పటపట కొరికింది క్రోధంతో. చెక్కు తీసిన కంద గెడ్డలా ఆవేశంతో వసంత వదనం ఎర్రగా పొంగింది

కళ్ళు అగ్నిజ్వాలల్ని కక్కుతుంటే.. ఆ పైన ఒక్క అక్షరం కూడా చదవలేక పోయింది.

రోషంతో ముక్కు పుటాలు అదురుతుంటే కసిగా ఉత్తరాన్ని రెండు ముక్కలుగా చించి వుండచుట్టి దూరంగా బయటికి విసిరేసింది

పశువుకంటే కూడా మనిషి హీనంగా ఎలా ప్రవర్తించగలడో- ఆమెకి మొట్ట మొదటిసారిగా అర్థం అయిన క్షణం అది...

చదువుండి సంస్కారం లేకపోవటం, అతి తెలివి ప్రదర్శించటం అంటే ఏమిటో కూడా ఆమెకి అప్పుడే తెల్సివచ్చింది

అతను ఉత్తరంలో అన్న మాటలే ఏ మగవాడైనా పెళ్ళయిన మొదటి రాత్రి "భార్య"తో కూడా అనడు. ఇద్దరు పిల్లలు పుట్టిన తరువాత కూడా అనడు. తల్లితోటి కూడా అనడు.

అయితే అనటం అనకపోవటం అన్నది మనిషి యొక్క సంస్కారానికి సంబంధించింది

ఆలోచనలు మెదడుని పదునెక్కిస్తుంటే ఎర్రని మొహంతో అగ్నిజ్వాలలు కురిపించే కళ్ళతో పాము బుసలా వుచ్ఛ్వాస నిశ్వాసాలు తీస్తూ అలా...ఎంతోసేపు... ఒంటరిగా కూర్చుండిపోయింది వసంత.

అసలు......

* * *

"ఠంగ్...ఠంగ్...ఠంగ్"

అర్ధరాత్రి...

గడియారం దీర్ఘంగా గంటలు కొడుతుంటే వులిక్కిపడింది కుముదినీదేవి

వ్రాస్తున్న కలాన్ని సగంలోనే ఆపి తలెత్తి గోడకేసి చూసింది.

అర్ధరాత్రి... పన్నెండు గంటల సమయం.

ఏను చిటుక్కుమన్నా వినిపించేటంత నీరవ నిశ్శబ్దంలోంచి ఆ గంటలు ఠంగ్ ఠంగ్‌న మార్మ్రోగి ఆగిపోయ్యాయి.

తిరిగి అదే నిశ్శబ్దం......

కౌముదిని వ్రాసిన కథ కాగితాల్ని వొత్తిగా చేర్చి 'పిన్' చేసి ఫైలు చేసింది.

"కథ" దాదాపు పూర్తి అయిపోయినట్టే. కొసమెరుపుగా రెండు ముగింపు వాక్యాలు వ్రాసి— "అమ్మాయిలూ జాగ్రత్త" అని టైటిల్ పెట్టి రేపు పత్రికా ఆఫీసుకి పంపిస్తే సరిపోతుంది." అనుకుంది.

నెమ్మదిగా కుర్చీలోంచి లేచి గదిలోంచి బాల్కనీలోకి వచ్చింది.

పౌర్ణమి రోజులు కావటంతో వెన్నెల పుచ్చపువ్వులా కురుస్తోంది.

ప్రకృతి కాంత ఆ వెన్నెల నీళ్ళతో తలంటు పోసుకుంటోంది.

డాబా పిట్టగూడల నిండా విరిసిన జాజితీగలు గుత్తులు గుత్తులుగా విరిసి ఆ వెన్నెల్లో మరింత అందంగా వున్నాయి.

సన్నటి ఆ పూల పరిమళం మత్తుగా తెరలు తెరలుగా వీస్తోంది.

ఆ అర్ధరాత్రి......

కుముదిని బాల్కనీ పిట్టగోడకి ఆనుకుని అలాగే నిల్చుంది.

పిండి జల్లెడ పడుతున్నట్లు వెన్నెల నింగి నుంచి ధారలుగా జారుతోంది

సన్నటి పూల పరిమళాన్ని మోస్తూ చల్లటిగాలి తెరలు తెరలుగా వీస్తోంది.

చెట్టు గుబురులో నక్కి వెన్నెలపిట్ట తియ్యగా పాడుతోంది

ఆ పాటలో "కానరాగాపు" భావాలు విషాదపు నీలి నీడలు.

మృగతృష్ణలాంటి ఎడారి కోరికలు...

ఆ కోరికల మధ్య కాగుతూ కుముదిని!

*

## మళ్ళీ ఊరేగింపులు!



అర్జెంటీనాలోని రాజకీయ పార్టీలకు ఈ మధ్య ప్రాణం వచ్చింది! ఏనిమిది సంవత్సరాల క్రితం అర్జెంటీనాలోని సైనిక ప్రభుత్వం—దేశంలో ఎటువంటి రాజకీయ సభలుకానీ, ఊరేగింపులుగానీ జరపకూడదని శాసించింది! అయితే 1984 వ సంవత్సరంలో దేశాన్ని ప్రజాస్వామిక దేశంగా మార్చాలనే సదుద్దేశంతో సైనిక ప్రభుత్వం మళ్ళీ రాజకీయ పార్టీలకు స్వేచ్ఛను ప్రసాదించింది! ఎవరైనా కోరుకొనేది స్వేచ్ఛనే! అయితే సైనిక ప్రభుత్వాల్ని నమ్మడం కొద్దిగా కష్టమే! చూద్దాం! ఈ ఉత్తర్వు ఎన్నాళ్ళు ప్రాణంతో ఉంటుందో!

—సరు